# ఎదురింటి గొడువ ★

రచన:
మహబుబ్.

నేననేది కూడా అంతే. పల్లెటూరిపిల్ల కాబట్టి పుట్టిల్లయినా చేరుకుంది. పట్నంపిల్ల అయివుంటే యీపాటికి లేచి పోక యేం చేస్తుంది? దీనిక్కారణం అతడేనా అంటే, అదీ ఒప్పుకోను. ఆపిల్లమాత్రం ఓర్చుకొనియుంటే యీసింగి నాదం యింతవరకూ వస్తూందా? పెళ్లిచేసుకొన్న మొగోడు! అదీ కొత్తగా ఆడదాని ముఖం చూడ్డం!! ఉన్నదంతా వులగబోస్తాం అనే కదూ వుంటుంది ఆశ? అయినా యింత యిదిగా చేస్తాడని అనుకోలేదు. కాస్త కొంగుపట్టుకొని తిరి గినా పరవాలేదు. కుచ్చెళ్లుపట్టుకొని జోగాడే యెంత చదు వున్నా, ఎవరికి తెలియకపోయినా, పెళ్ళా మేమనుకోదూ? ఏమనుకోడానికి దానికైతే ఏం తెలుస్తుంది? పెళ్లంటే యిదేనేమో అనుకుంది. ఇంత చండాలంగానే వుంటారేమో ఆడోళ్ళు మొగోళ్ళు! అని అనుకుందేగాని ఎవరితో చెప్పింది కాదు. అసలు ఏమని చెప్పాలి? మా యింటాయన అస్త మానమూ బుగ్గలు కొఱకడం, పొయ్యిదగ్గర కూర్చున్నా వీపుమీద వాలడం, కుచ్చెళ్ళు లాగడం, యివీ చేస్తూన్నా డంటే తనకేసే నవ్వరూ? పెళ్లయి పదినెలలైనా అయివుంటే పరవాలేదు. పాతమంచంపైని పెళ్లికొడుకు లాగుంటుంది. పాపం! పసిపిల్ల! దాన్ని యీలా నమిలేస్తే దాని గతేం కావాలి? ఎప్పుడు చూచినా చెంపలమీద పండ్లకాట్లే వుంటే ఆపిల్ల బయట తిరిగేదెట్లా? పోనీ, నీ పెళ్ళామే అనుకో నువ్వుకూడా కొక్కోకం కళాశాస్త్రం చదివినవాడివే అనుకో. రోజూ అమృత సంజీవిలేహ్యం తింటున్నావనుకో - అయితే కొత్తపెళ్ళాంమీద కన్నుతెరువని కామమ్మమీద ధనుర్విద్య చూపించడం అనేదీ, అంత రసవంతంగా వుండదనుకుంటా! రోజూ, ఏరు మాటిమాటికి పొంగుతుందా? అనుకొని ఆ పిల్లైనా కాస్త ఓర్చుకొని, వాన్నే రాసుకుంటూ తిరిగే వుంటే వానిక్కూడా విసుగుపుట్టునేమో? అయితే వాడుమాత్రం పరాయి స్త్రీని కన్నెత్తిచూడడు. పోని యింటిదాన్ని నగ్నంగా చూచినా తృప్తి అవుతాడా? అదీ లేదు. అందుకే ఆపిల్ల అస్తమానమూ అఘోరిస్తూ అమ్మ యింటికి చెప్పకనే పోయింది. సరే వాండ్ల అమ్మ నాన్న తప్పంటామా? అదీ లేదు. స్కూలుమాష్టరు పిల్లను చిలకలాగా సాక్కుంటా డని విరగబడియిచ్చారు. ఇంతకూ స్కూలు యింటికి పది గజాలు దూరమైనా వుందా అంటే బడిపక్కనే యిల్లు. ఇక ఆపిల్లగతి యేంకావాలి? కొంచెం తిరుగబోత వాస నొచ్చినా హాజరైపోతాడు. వస్తిమో పోతిమో అనుకోడు. పప్పుకుండ క్రిందికి దించినంతసేపు ఆపిల్ల వెనకాల్నే కూచ్చోని రెండు చేతుల్ను దాని భుజాలపై వేస్తే...? వేస్తే పరవాలేదు. ఆరెండు చేతుల్ను రొమ్ములపైకి పోనిస్తే ఎంత పల్లెటూరిపిల్లైనా నలిగిపోదూ? ప్రేమ అంటే ఒప్పుకుంటా గాని, దీన్నంతా ప్రేమకే జమకట్టాలంటేనే నాకు ఒక విధ ముగా వుంటుంది.


దాంతోనే పోయిందా యీఖర్మ! పగలంతా బుగ్గలు కొఱకడం! రాత్రిల్లు ......కొరకడం! ఇక ఆపిల్ల బ్రతికే విధానం...? పట్నంపిల్లయినావుంటే "ఇతగాడికి ముద్దెట్టు కోడమే తెలీదు. తర్ఫీదుచేయడం నావల్ల కాద"ని మహిళా మండలికి తప్పీల్లతో దేకీలు దాఖల్‌చేసి దావారాసి విడాకు లైనా యిస్తుంది. నోరెరుగని ఆపిల్లకు యేంచేతకాలేదు. వాడు మాత్రం మొదటిరోజే ఒక మోస్తరుగా పోయివుంటే బాగుం డేది. ఆరోజే కన్నంవేసి గాభరాచేశాడు. పోనీ, వానికి ఆ పిల్లపై ప్రేమలేకనా? కొత్తపిచ్చర్ వచ్చిందంటే హాజరై వుంటారు. అంతేకాదు. సినిమాకు పోయివచ్చారంటే ఆ పిల్లకు చెప్పుకోడానికి సిగ్గుకాని తొలికోడి కూసినంతవరకూ ఆ మంచం హార్మోనియం వాయిస్తూ వుంటుంది. అదీ కాదు నేను చెప్పేది? ఎప్పటికైనా పెళ్ళాం తనదే. ముప్పైమూడు గంటలూ నోట్లో వ్రేలుపెట్టి చప్పరిస్తూండుమన్నా పడి వుంటుంది. అటువంటిదాన్ని యీవిధంగా యేడ్పిస్తే...? ఆపిల్లకు పెళ్లంటే బాగా అర్థమైంది. ఒక తలకాయవాని తోనే నేను యీయమబాధలు పడ్తున్నానే, పది తలకాయల రావణయ్యతో మాతల్లి మండోదరి యేలాగు కాపురంచేసిందో అని అనుకుంటుంది.

ఇప్పుడుపోయి పిల్చుకరమ్మంటే నువ్వే పో అనమూ? నేను పోతే వస్తుందో లేదో అంటే కాపురంచేసే దెవళ్లో?


జీవా

[స్టమక్ పవుడర్ ఆపరేషన్ అవసరంలేకుండా చికిత్స]

సకలవిధములగు కడుపునొప్పులున్ను Appendicitis అను కడుపునందు ఏర్పడు వ్యాధినిన్ని కడుపునందు గలుగు



రణములు, గడ్డలు మొదలగు వాటిని కడుపును ఆపరేషను చేయకనే ఈఔషధము వృత్తరవాదముతో గుణపరుచును. ఈఔషధమును మలయాళ అష్టాంగ హృదయము ననుసరించి మిక్కిలి ప్రయాసపడి తయారు చేయబడినది. ఈ ఔషధము అల్‌సిర్, మలబంధం, పుల్లతేనుపు, పేగుల ద్వారాకలుగు అనేకవ్యాధులు, గుల్మం, భోజనమునకు మునుపో లేక తరువాతనో గలుగు కడుపునొప్పి మొదలగు అనేక సంకట ములను ఖండితముగా గుణపరుచును. దీనివిషయమై విశేష ముగా చెప్పనేల ఒకతూరి తెప్పించి భుజించిన యదార్థము తెలియును. సుఖపడవచ్చును.

30 దినముల 60 పూటలమందు క్రియం 2—8—0

ధనలక్ష్మి అండు కంపెని,

నెం. 6, లాయర్ చిన్నతంబి మొదలి వీధి, మద్రాసు.

# విమల వివాహం ★

రచయిత :

ఏకా వెంకటరామ శేషగిరిరావు.

విమల పడకకుర్చీలో మేనువాల్చి తన వివాహసమస్యనుగూర్చి దీర్ఘంగా ఆలోచించ సాగింది. ఎన్నాళ్ళు ఆలోచించినా అది తేలే సమస్యగా తోచలేదు. మధూ, మురళీ యిద్దరూ చిన్నతనంనుంచీ విమలతో ఒకే స్కూల్లో చదువుకున్నవాళ్ళే! తెలివితేటల్లో, అందచందాల్లో ఆస్తిపాస్తుల్లో సమానులే! ఇద్దరూ విమలను గాఢంగా ప్రేమించినట్లు ఆమెకు తోచింది. సుందోపసుందుల్లాగా పోరాడి ప్రేమకు బలి అవటానికి కూడా సంసిద్ధులైనట్లు కూడా ఆమె గ్రహించింది. మధూ, మురళీలమధ్య ఉన్న చిరకాల స్నేహం చెడటానికి కూడా విమల కారణమైంది. వాళ్ళిద్దరికీ విమలను వివాహం చేసుకొనేవిషయంలో పోటీపడ్డది. విమలకుకూడా యిద్దరంటే యిష్టమే.

విమలపైకి ఎటువంటి చింతా, చీకూ లేని మనిషిలాగా కనపడ్డా, లోపలమటుకు ఈ సమస్యతోనే కుమిలిపోసాగింది. రాత్రింబవళ్ళు యిదే ఆందోళన. విమల కృష్ణారావుకు ఏకైకపుత్రిక. విమల భూమిమీద పడ్డప్పటినుంచీ తల్లి, తండ్రీ కృష్ణారావే! కృష్ణారావు ధనవంతుడైనా పునర్వివాహాన్ని తలపెట్టలేదు. ఆధునికపద్ధతులమీద నవనాగరికురాలుగా తయారుచెయ్యాలనే ఆశయంతో బి. ఏ. దాకా చదువు చెప్పించాడు విమలకు. చదువుకుతోడు చక్కదనంతో విమల ఎంతమందినో ఆకర్షించింది. అప్పటికే విమలకు ఇరవై ఏళ్ళు పైబడి ఉంటాన పెళ్ళిచెయ్యకుండా ఉంచటానికి యిష్టంలేక ఎన్నో మంచి సంబంధాలను తీసుకవచ్చాడు. పిల్ల అందరికీ నచ్చింది కానీ విమలమాత్రం నా కెవ్వరూ నచ్చలేదంది. పైగా యిప్పట్లో పెళ్ళిమాట తలపెట్టవద్దని కూడా తండ్రితో మొహమోట పడకుండా చెప్పింది. సరే! నీ యిష్టం అని కృష్ణారావు పెళ్ళిప్రయత్నాన్ని విరమించుకున్నాడు. చిరునవ్వు చిందులుత్రొక్కే ఆమె వదనం వాడి విషాదరేఖలు ప్రస్ఫుటం కావటం చూసి కృష్ణారావు ఎందుకా అని అనుమానపడ్డాడు. ఇదివరలో ఎక్కడికి పోయి వస్తున్నా సంతోషంతో స్వాగతమిస్తూ రోజూ కులాసాకబుర్లతో తండ్రిని సంతోషపెట్టే విమల నీరసించి పేలవంగా తయారు కావటం కృష్ణారావుకు హృదయసంక్షోభమును రేకెత్తించింది.

ఒకరోజు కృష్ణారావు విమల దగ్గరచేరి 'అమ్మాయీ! ఎందుకలా అర్థంకాని ఆందోళనతో మనస్సును పాడుచేసుకుంటావు. నీవు యీవిధంగా నిరుత్సాహంగా ఉండటంవలన నామనస్సు ఎంతగా బాధపడుతోందో చెప్పలేను. నీ అభ్యుదయాన్ని వాంఛించి పెళ్ళిచేసుకోకుండా కాలాన్ని దుర్భరంగా గడుపుతున్నాను. నా సర్వస్వం నీవే నని ఈనాటికైనా గ్రహించు. నీ హృదయాన్ని కలవరపెట్టే సంగతి ఏదైనా ఉంటే నిర్భయంగా బైటపెట్టు, సంతోషిస్తాను. తండ్రి హృదయాన్ని గ్రహించిన విమల అసలు సంగతి బైటపెట్టందే లాభం లేదని తండ్రితో తన మనోవాంఛను తెలియపరచింది. మనస్సులో ఉన్న అభిప్రాయాన్ని కప్పిపుచ్చి యిప్పట్లో పెళ్ళి అవసరం లేదని మొండిపట్టుపట్టిన విమల పెళ్ళిచేసుకోటానికి అంగీకరించటం సంఘానికి వెరిచే కృష్ణారావుకు సంతోషజనకమయింది. సరే! ఈరాత్రి ఆలోచించి రేపు ప్రొద్దునకల్లా ఏ సంగతీ తేల్చిచెపుతానని వెళ్ళిపడుకున్నాడు. కృష్ణారావు కళ్ళు మూశాడు కాని నిద్రపట్టిందికాదు. ఆలోచించగా ఆలోచించగా చక్కటి ఉపాయం తట్టింది. ఆ ఉపాయం ఈ క్లిష్టసమస్యను పరిష్కరించగలదనే ధైర్యం చేకూరింది.

మర్నాడు విమలను మధూ, మురళీ ఊళ్ళో ఉన్నారా అని అడిగాడు. ప్రస్తుతం ఊళ్ళో లేరు, వేసవి శలవలకు స్వగ్రామాలకు వెళ్ళారంది విమల. అయితే వాళ్ళ యడ్రసులు తెలిస్తే వ్రాసియివ్వమని అడిగాడు. మధూ, మురళీలకు చెరో ఉత్తరం వ్రాసి పోస్టుచేశాడు. ఆ ఉత్తరాల్లో వ్రాసిన సంగతులు కూతురుకు బహిర్గతంచెయ్యకుండా గోప్యంగా వుంచాడు.

మూడోరోజుకల్లా మధుదగ్గరనుంచి ఒక కవరు కృష్ణారావుకు అందింది.

విమలా !

నీవు స్ఫోటకంతో బాధపడ్డావన్న సంగతి ఉత్తరంద్వారా తెలుసుకున్నపుడు నా హృదయం ఎంత ఉద్వేగంచెందిందో వర్ణించలేను. నీ సౌందర్యవదనం పూర్వశోభను గోల్పోయిందనీ, నిన్ను చూడాలని పరితపిస్తోందనీ మీనాయన వ్రాశారు. కానీ విమలా! ఒకటిమాత్రం గ్రహించు. హృదయాలు వేరు కానపుడు తక్కిన విషయాలు ఎటువంటి చలనత్వాన్ని ప్రకోపించవు. త్వరలో వచ్చి నిన్ను కలుసుకుంటాను. నీ సున్నిత హృదయంలో సేను సంపాయించుకున్న స్థానం అలాగే ఉండిపోవాలని నా ఆశయం. నిన్ను వివాహమాడటానికి వేరే అభ్యంతరం ఎట్టి అవాంతరాలు సంభవించినా ఉండబోదు.

ఇట్లు

నీ ప్రేమికుడు

మధు.

ఆ ఉత్తరాన్ని దాచివుంచి మరో ఉత్తరానికి ఎదురుచూశాడు. నాల్గోరోజున మురళి వ్రాసిన లేఖ చేరింది.

విమలా !

ఇంతలో అనుకోకుండా యింత మార్పును పరమేశ్వరుడు నీకు కల్పిస్తాడని కలలోనైనా అనుకోలేదు. మావాళ్ళు వేరే సంబంధం నిశ్చయించి పెళ్ళిచేయాలని పట్టుబట్టి బలవంతం చేస్తున్నారు. నీవు ఎంతమాత్రం నా విషయంలో ఆశపెట్టుకోవద్దు.

ఇట్లు

నీ మిత్రుడు

మురళి.

రెండు లేఖలనూ చదివి తండ్రి విమలకు యిచ్చాడు. రెండు ఉత్తరాలనూ చదివింది. గాఢంగా ప్రేమించి హృదయాన్ని అర్పించిన